అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 ఆగష్టు 2024 పేజీలు : 04

టీబీ డ్యాంను సందర్శించిన ఆంధ్రా నిపుణుల బృందం

టీబీ డ్యాంలో 19వ క్రస్ట్ గేట్ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆంధ్రా నుంచి వచ్చిన ఇంజినీర్ల బృందం

హాస్పేటలోనే తయారు చేస్తున్న క్రస్ట్ గేట్‌ను పరిశీలిస్తున్న కొప్పల జిల్లా మంత్రి శివరాజ్‌తంగడిగి

- 19వ క్రస్ట్ గేట్ అమర్చేందుకు చర్యలు

బళ్లారి, ఆగష్టు12, ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లలో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం విధితమే. సాంకేతిక నిపుణుల అభిప్రాయం, మార్గదర్శకం మేరకు హోస్పేటలోని క్రస్ట్ గేట్ నిర్మించేందుకు స్థానిక నారాయణ్ ఇంజనీరింగ్ వర్ క్స్ సంస్థకు అప్పగించిన నేపథ్యంలో క్రస్ట్ గేట్ నిర్మాణ పనులను కొప్పళ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివరాజ్ తంగడిగి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నిపుణుల బృందం కూడా సోమవారంనాడు జలాశయాన్ని సందర్శించి కూలిన 19వ క్రస్ట్‌గేట్ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తుంగభద్రబోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన అధికారుల సభలో ప్రస్తుతం కొట్టుకుపోయిన గేట్ కలిగి ఉన్న సామర్థ్యానికి తగినట్లుగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో గేటును నిర్మిస్తున్నట్లు, త్వరితగతిన ఈ కార్యాన్ని పూర్తి చేసి క్రస్ట్ గేట్‌ను అమర్చే కార్యం చేపడతామని చెప్పారు. 60/20, 48 టన్నుల సామర్థ్యంతో కూడిన గేటును నిర్మించేందుకు ఐదు విభాగాల్లో తక్షణమే కార్యాన్ని చేపట్టేందుకు సూచించినట్లు తెలిపిన ఆయన దీనికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో పాటు అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్ల బృందం తుంగభద్ర బోర్డు అధికారులతో మూడు దఫాల చర్చ జరిగినట్లు తెలిసింది. కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌కు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు, గేటు నిర్మాణానికి తక్షణమే ఆయన అనుమతినిచ్చినట్లు తెలిపిన బోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల జలాశయంగా ఉన్న తుంగభద్ర డ్యాం అందరి అభిప్రాయాలను తీసుకొని గేటును అమర్చే కార్యాన్ని చేపడతామని చెప్పారు. అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి తదితరులు డి.సి.ఎం. శివకుమార్‌ను కలిసి చర్చించడం కనిపించింది. మరొకవైపు శాశ్వతంగా గేటు నిర్మించే బదులు అత్యవసరంగా స్టాప్ లాక్ గేటును తక్షణమే అమర్చి నదిలోకి అపారంగా వదులుతున్న నీటిని అరికట్టాలన్న సూచన కూడా ఆంధ్ర నుంచి వచ్చిన నిపుణుల బృందం సూచించినట్లు తెలిసింది. స్టాండర్డ్‌గా క్రస్ట్ గేటు నిర్మాణానికి చాలా సమయం పడుతున్నందున జలాశయంలో సగం నీటినైనా కాపాడుకునేందుకు కొట్టుకుపోయిన 19వ గేటును పూర్తిగా మూసివేసి, అక్కడనీరు పారకుండా నియంత్రించేలా స్టాప్ లాక్ గేట్‌ను అమర్చే నిర్ణయం తీసుకున్నట్లు తుంగభద్ర బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఆదివారంనాడు లక్ష క్యూసెక్కులకు పైగా డ్యాం నుంచి దిగువకు అన్ని క్రస్ట్ గేట్ల నుంచి నీరు వదలగా సోమవారంనాడు 1.45 లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు. దీంతో సోమవారం ఒక్కరోజే 8 టీఎంసీల నీరు నదిలోకి వృథాగా పారింది. తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. డ్యాం అవుట్ ఫ్లో ప్రమాణాన్ని మరింత పెంచే అవకాశం లేకపోలేదు. సోమవారం రాత్రి నుంచి 1.50 లక్షల క్యూసెక్కులు నదిలోకి వదిలే అవకాశం ఉంది.

భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త

వివిధ జాతీయరహదారులు, పవర్‌గ్రిడ్, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్, రైల్వే, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150, పవర్‌గ్రిడ్, ట్రాన్స్‌కో 132 కెవిలైన్, సోలార్ పవర్‌కార్పోరేషన్ లిమిటెడ్, రైల్వేకి సంబంధించి గుంతకల్లు - గుంటూరు లైన్ ఎలక్ట్రిఫికేషన్ డబ్లింగ్ పనులు, ఎపిఐఐసి, ఇండస్ట్రియల్ పార్క్, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను సకాలంలో చేపట్టాలన్నారు. ప్రాధాన్యత ప్రకారం భూసేకరణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి ఇబ్బందులు, అలసత్యం లేకుండా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులు వుంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి సమయం పడుతోందని త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసేందుకు మండల స్థాయిలో దృష్టి సారించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఒలు వసంతబాబు, రాణిసుస్మిత, నేషనల్ హైవే డిఇ రామచంద్రారెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, తహశీల్దార్లు బాలాజీ, పుణ్యవతి, బ్రహ్మయ్య, రమాదేవి, ట్రాన్స్‌కో ఇఇ శ్రీధర్, కలెక్టరేట్ జి-సెక్షన్ సూపరింటెండెంట్ రియాజ్, కలెక్టరేట్ ఏఒ మారుతి, నేషనల్ హైవే టెక్నికల్ మేనేజర్ మురళి, అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ సాయికృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ ఆయ్యారు. సోమవారం ఢిల్లీలో పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి సమావేశమైన మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై చర్చించినట్లు సమాచారం.

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమై చర్చిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

నేడు హొసపేటలో తుంగభద్ర ప్రాజెక్టును సందర్శించనున్న మంత్రి నిమ్మల రామానాయుడు

- బెంగళూరు విమానాశ్రయంలో స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అగస్టు 12 ప్రభాతవార్త

తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో అంధ్రప్రదేశ్-కర్నాటక రాష్ట్రాల పరిధిలో మరమ్మతుల కోసం యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తుంగభద్ర ప్రాజెక్టును సందర్శించేందుకు హోస పేటకు వెళుతున్నట్లు టిడిపి వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సోమ వారం రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో 60 టిఎంసిల నీరు బయటకు వెళ్లితే కర్నూలు జిల్లాలోలని కౌతాళం, కోసిగి, మం త్రాలయం, నందవరం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1070,112,1800 425 0101కు ఫోన్ చేయాలని ప్రభుత్వం హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం హోసపేటలోని తుంగభద్ర ప్రాజెక్టును సందర్శనకు విచ్చేస్తున్న సందర్భం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాకుండా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు చెందిన ఎస్.అర్ కన్‌స్ట్రక్షన్స్ డెవలపర్స్ సంస్థ తరపున సహాయ సహకారాలు అందిం చేందుకు సిద్ధమన్న సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బాధ్యతతో మంత్రి నిమ్మల రామానాయుడుకు స్వాగతం పలకడంతోపాటు అయన వెంట మంగళవారం హోసపేట తుంగభద్ర ప్రాజెక్టు పరిశీలనకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం తెలిపింది. అత్యవసర చర్యల కోసం అంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు కర్నాటక ప్రభుత్వ ప్రతినిదులు, నీటి పారుదల ఇంజనీర్లు 19వ గేటు ఏర్పాటు చేయడానికి యుద్ధప్రాతిపదిక చర్యలు చేపడుతున్న అంశం

రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలుకుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

" టీం " సుదర్శన్‌రావు జేఎన్‌టియుఏలో పెద్ద ఎత్తున బదిలీలు

- పలువురికి స్థాన చలనం - ప్రిన్సిపాల్‌గా చెన్నారెడ్డి నియమకం

అనంతపురం సిటీ, ఆగస్టు 12 ప్రభాతవార్త

జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పెద్ద ఎత్తున బదిలీలు చేపట్టి పరిపాలనలో తనదైన పాలన ఉండేలా తన టీంను సిద్ధం చేసుకున్నారు. జేఎన్‌టియుఏ పరిధిలో ఒకేసారిలో 25 మందికి స్థాన చలనం కల్పించారు. పలువురికి స్థాన చలనం కల్పిస్తూ జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సిపాల్‌గా చెన్నారెడ్డిని, అరుణకాంతిని పులివెందుల జేఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. అదే విధంగా విసి ఓఎస్‌డిగా దేవన్నను డైరెక్టర్ అకాడమిక్ ప్లానింగ్‌గా సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ వాల్యూయేషన్‌గా నాగ ప్రసాద్‌నాయుడు, డైరెక్టర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌గా వైశాలిని, ఈశ్వర్‌రెడ్డిని డైరెక్టర్ సాఫ్ట్‌వేర్‌డెవలప్‌మెంట్ సెంటర్‌కు బదిలీ చేశారు. అదే విధంగా భానుమూర్తిని డైరెక్టర్ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌గా ప్రశాంతిని డైరెక్టర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్‌కు నియమించారు. అదే విధంగా పద్మ సువర్ణను డైరెక్టర్ ఐక్యూ ఏసి ఇన్‌చార్జ్ డైరెక్టర్ స్పాన్సర్డ్ రిసెర్చ్‌గా నియమించారు. సుబ్బారెడ్డిని జేఎన్‌టియుఏ పులివెందుల వైస్ ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు. అదే విధంగా విశాల్‌ను డైరెక్టర్ ఇండస్ట్రియల్‌రిలేషన్ ప్లేస్‌మెంట్‌గా నియమించారు. శివకుమార్‌ను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, శ్రీధర్‌ను అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్‌గా నియమించారు. శ్రీనివాసులును కోఆర్డినేటర్ ఇండస్ట్రియల్ రిలేషన్, ప్లేస్‌మెంట్‌గా నియమించారు. అంకారావుని అడిషనల్‌కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్-3గా నియమించారు. అదే విధంగా వసుందరను వైస్ ప్రిన్సిపాల్ జేఎన్‌టియుఏగా, ఓం ప్రకాష్‌ను పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా నియమించారు. అరుణ మస్తానిని కోఆర్డినేటర్ అకాడమిక్, ప్లానింగ్‌గా రమణారెడ్డిని పులివెందుల నుంచి కలికిరి ఆచార్యులుగా బదిలీ చేశారు. నరేష్‌కుమార్‌ను కలికిరి కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతిగా నియమించారు. నాగవేణిని డిప్యూటీ రిజిస్ట్రార్ కలికిరికి బదిలీ చేశారు. అలాగే నూర్ మహ్మద్‌ను అసిస్టెంట్ రిజిస్ట్రార్ జేఎన్‌టియుఏ విసి పేసికి బదిలీ చేశారు. లింగప్పను జేఎన్‌టియుఏ కళాశాల డైరెక్టర్ అకాడమిక్, ప్లానింగ్ సెక్షన్‌కు బదిలీ చేశారు. సునీల్‌కుమార్‌ను విసి పేసీ నుంచి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్‌కు బదిలీ చేపట్టారు. ఆయా కేటాయించిన స్థానాలలో తక్షణమే బాధ్యతలు చేపట్టాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

ఐఎస్ఓ సర్టిఫికేట్ అందుకోబోతున్న

ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం రాష్ట్రంలోనే మొదటిది..!

-ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవంరోజు కలెక్టర్‌చే ఇప్పించేందుకు చర్యలు

లీడ్ ఆడిటర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ సందేహాలను నివృత్తి చేస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, మండల సర్వేయర్ ఆర్.డి.రత్నాకర్‌బాబు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఐఎస్ఓ సర్టిఫికేట్ అందుకోబోతున్న ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం రాష్ట్రంలోనే మోదటిదని క్వాలిటీస్ మేనేజ్‌మెంట్ సిస్టం ఇంటర్నేషనల్ ఎన్‌జీఓకు చెందిన లీడ్ ఆడిటర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ పొందేందుకు ముస్తాబవుతున్న ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించింది. కార్యాల యంలో ఐఎస్ఓ నిబంధనల మేరకు 39 రకాల ప్రమాణాలకు అనుగుణంగా జరిగిన మార్పులు, చేర్పులను స్థానిక తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ఆయనకు వివరించగా లీడ్ ఆడిటర్ అన్ని విభాగాలను కలియతిరిగి అక్కడి ఏర్పాట్లను నమోదు చేసుకున్నారు. కార్యాలయ ఆవరణం, పరిసరాలు, రిసెప్షన్ మోదలు ప్రజా సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలు చేయు పద్ధతులు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లీడ్ ఆడిటర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ విలేఖరులతో మాట్లాడుతూ కార్యాలయంలో 39 ప్రమాణాలకు అనుగుణంగా 90శాతం పనులు పూర్తి చేశారని అక్కడక్కడ చిన్న చిన్న మార్పులకై సూచనలు చేశామని కార్యాలయాన్ని ఐఎస్ఓ సర్టిఫికేషన్ కోసం సిఫార్సు చేస్తున్నామని చాలా తక్కువ సమయంలో కార్యాలయంను ముస్తాబు చేసిన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ క్రెడిట్ మొత్తం దక్కుతుందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఐఎస్ఓ సర్టిఫికేట్ ఇచ్చేలా చూస్తున్నా మన్నారు. ఏ కార్యాలయమైన ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందాలంటే ప్రమాణాలకు అనుగుణంగా కిందిస్థాయి నుండి పనితీరు బాగుఒ డాలన్నారు. జరిగిన మార్పులు కొనసాగించాలని ప్రతి ఏడాది సందర్శనలు కొనసాగుతాయన్నారు. ఫైల్స్ మూవింగ్, పనితీరు, సిటిజన్ చార్ట్ ప్రకారం పౌర సేవలు, బాధ్యాతాయుతమైన, పారదర్శక పాలన నిరంతరం కొనసాగాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన 20 కార్యాలయాలు ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందాయని లీడ్ ఆడిటర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ వివరించారు. అనంతరం తహశీల్దార్ ఎస్.మహబుబ్‌బాషా సిబ్బందితో సమావేశమైన ఆయన పలు సూచనలు చేశారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు అందే ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నందు కాన్ఫరెన్స్ హాలులో పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్‌డిఓ భాగ్యరేఖతదితర అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 262 అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపకల్పనకు నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశ్యం చేశారు. ప్రత్యేక అధికారులు తమ మాతృశాఖలపై దృష్టిసారించాలని, ప్రతి సోమవారం, శుక్రవారాలలో 09:30 నుండి 10:30 గంటల మీమీక్షేత్ర స్థాయిలో పర్యటనలో సమస్యలపై ర్యాండమైజేషన్ చర్చించడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లా అధికారులు వారి సిబ్బందిచే ఎటువంటి తప్పులు జరిగినా సహించేది లేదన్నారు. రెవెన్యూ హౌసింగ్, పెన్షన్, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం క్రింద దినసరి కూలీలకు పనులు కల్పించుటకుచర్యలు తీసుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం, ఐక్యమత్యం, జాతీయసమగ్రత పెంపొందేలా చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో మీ కోసం సమావేశ మందిరం నందు జాతీయ జెండాను చేతబూని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జలిఆల్లో ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని విద్యాసంస్థల్లో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను చేతబట్టి జాతీయ జెండాను గౌరవిద్దాం... వందేమాతరం... భారత్ మాతాకిజై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుబ్బారావు, డా ్వమ పిడి విజయప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, పట్టుపరిశ్రమ శాఖజెడి పద్మావతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, పిసిఓ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ పిడి వెంకటరమణారెడ్డి, ల్యాండ్ సర్వే ఎడి రామకృష్ణ, ఎల్‌డిఎం రమణకుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్రనాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రావు, సాంఘిక సంక్షేమ అధికారి శివరంగప్రసాద్, చేనేత, జౌళి పరిశ్రమ శాఖ అధికారి రమేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జున, జిల్లా క్రీడల అధికారి ఉదయ్‌కుమార్, జెడ్ఎం సహానిసోని, గ్రామవార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ మంజువాణి, ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి మల్లీశ్వరీ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, డిఇఓ మీనా, సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డబ్బుతిన్నాడు...పని చేయకుండా వేధిస్తున్నాడు

- డిఎస్ఓ తీరుపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

పుట్టపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త

సెల్ఫ్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ఫామ్-బి అనుమతి పత్రం మంజూరు కొరకు దరఖాస్తు చేసుకొని యేడాది అవుతున్నా పట్టించుకోకుండా జిల్లా పౌరసరఫరాల అధికారి (డిఎస్ఓ) వంశీకృష్ణారెడ్డి తమను వేధిస్తున్నాడని, లక్ష రూపాయలు డబ్బులు తిని కూడా తమ పని చేయకుండా ఏదో ఒక వంకతో వాయిదా వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ యువకుడు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు, నల్లమాడ మండలం వేళ్లమద్ది గ్రామ సమీపంలో సెల్ఫ్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ఫామ్ బి అనుమతి పత్రం కొరకు దరఖాస్తు చేసుకున్నట్లు సేల్స్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. గత యేడాది కాలంగా తమ దరఖాస్తు ముందుకు కదలకుండా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి ఏదో ఒక కారణం చెప్పి ఆలస్యం చేస్తున్నారన్నారు. దీనిపై గత నెల 22వ తేదిన జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ మీకోసం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అనంతపురం నుండి తనకు ఫైల్ రాలేదని, రెండు వారాలు సమయం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌ను డిఎస్ఓ కోరారన్నారు. వారం క్రితం బంకు వద్దకు వచ్చి సర్వే చేయాలంటూ కొత్తనాటకానికి తెరతీశారన్నారు. తమను ఫాం బి అనుమతి కోసం రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశారని, అయితే ఇప్పటికే ఆయనకు లక్ష రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. అడ్మినిస్ట్రేషన్‌లోని అధికారులు ఒక్కోక్కరు ఒక్కోక్క విధానం చెబుతున్నారని, ఎన్ఓసి రీవ్యాల్యూషన్ చేయాలని, మీ భూమి తగ్గిందా? పెరిగిందా? సర్వే చేయాలని తదితర కారణాలు సాకుగా చూపుతూ ఆలస్యం చేస్తున్నారన్నారు. గ్రీవెన్స్‌లో తమ దరఖాస్తులను సంబంధిత అధికారికి పంపుతున్నారే కానీ తమకు న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డికి వివరణ కొరకు చరవాణి ద్వారా సంప్రదించగా ఆయన స్పందించకపోవడం గమనార్హం.

దరఖాస్తు పత్రాలను చూపుతున్న బాధిత యువకుడు చంద్రశేఖర్

తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు ప్రభుత్వ వైఫల్యమే

-కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర

అనంతపురం, ఆగష్టు 12 ప్రభాతవార్త బ్యూరో

.తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు విజయేంద్ర ఆరోపించారు.

సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి వృథా రైతులకు తీరని నష్టం అన్నారు. రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిబి డ్యాంలో 16 నుంచి 33 గేట్ల దాకా నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వానిదే. కర్ణాటక డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. తుంగభద్ర ప్రాజెక్టులో వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

విజయేంద్ర

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు..

డి.హీరేహాళ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

విద్యార్థిని, విద్యార్థులు మాదవక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజుగోపాల్ సూచించారు. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నసముక్త భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తు మీద తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వం దేశ వ్యాప్తంగా యువతను మాదకద్రవ్యాలను దూరం చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.గంగాధర మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యాం 19వ గేటును వెంటనే ఏర్పాటు చేయాలి.... సిపిఐ

రాయదుర్గం, ఆగస్టు 12 ప్రభాతవార్త:

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు..

కర్ణాటక రాష్ట్రంలో ఉన్న తుంగభద్ర జలాశయంలో 19వ గేటు కొట్టుకుపోవడం చాలా బాధాకరమని, గేట్ చైన్ లింక్ తెటిపోవడం అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు వెంటనే తుంగభద్ర డ్యాం అధికారులు 19వ గేటును ఏర్పాటు చేయాలసి సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర జలాషయంలో 19వ గేటు కోట్టుకుపోవడంతో దాదాపు 60శాతం నీరు ఖాళీ అయ్యే పరిస్థితి ఉందని, నీరు వృథా కాకుండా తొందరగా చర్యలు చేపట్టాలని హెచ్చెల్సీ కింద పంటలు పెట్టుకునే ఆయకట్టు రైతులు డ్యాం నుండి నీరఉ పొంది పొర్లుతఉన్నప్పుడు చాలా హర్షం వ్యక్తం చేశారన్నారు. కానీ ఈ సంఘటన జరిగిన వెంటనే రైతులలో తీవ్రమైన ఆందోళన చెందే పరిస్థితి నెలకొందని, తుంగభద్ర నుండి సుమారఉ 75వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందని మేదావులు చెబుతున్నారన్నారు. దీని సామర్థ్యం 105టిఎంసిలని, ఇదే విధంగా నీరు వెళ్లితే రోజుకు 9టిఎంసిలు నీరు వృథా కానుందని అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాలకు తాగు, సాగునీరు అందించే ఈ తుంగభద్ర డ్యాంలో ఈ విధంగా సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, మిగతా 32గేట్లు కూడా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కర్ణాటకలో గానీ, ఆంధ్రలో కానీ ప్రాజెక్టుల మరమ్మతులకు ప్రభుత్వాలు నిధులు కేటియించి ముందస్తుగా వాటి భద్రతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ ఘటన కళ్ళముందే నీరు వృథా అవుతుంటే చూడగలమె గానీ ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని, దాదాపు 60శాతం నీరు ఖాళీ అయితే కానీ దీన్ని అరికట్టే అవకాశం లేదని, ప్రభుత్వాలు స్పందించి ఆంధ్రలో గానీ, కర్ణాటకలో కానీ ఏ రాష్ట్రంలో అయినా పాలక ప్రభుత్వాలు పాత డ్యాంలను పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. వెంటనే 19గేటును ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిసున్ట పార్టీ సిపిఐ తరుపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పేస్వామి, కొట్రేష్, నరసింహులు, నాగరాజు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారును సన్మానించిన ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకులు

కంబదూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త

కంబదూరు మండల నూతన తహశీల్దార్ బాల కిషన్‌ను సోమవారం ఎస్సీ, ఎస్టీ, జేఏసి సంఘాల నేతలు మండల అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో సేన్మానించారు. నూతన తహశీల్దారుగా బాద్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, శివన్న, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మండలంలోని ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దారును కోరారు.

తహశీల్దార్‌ను సన్మానించిన సివిల్ సప్లై సిబ్బంది

కంబదూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త

కంబదూరు మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బాలకిషన్‌ను టిడిపి మండల కన్వీనర్ శివన్నతో కలిసి సివిల్ సప్లై సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

గుమ్మఘట్ట, ఆగస్టు 12 ప్రభాతవార్త:



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

మండల కేంద్రానికి నూతన తహసీల్దార్ యన్.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల టిడిపి నాయకులు తహసీల్దార్‌ను శాలువా కప్పి పూలహారాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని పలువురు టిడిపి నాయకులు, పలు సంఘాల నాయకులు గోనబావి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దుర్గేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణప్ప, ఎంఎంజేఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులు బానేపల్లి మద్దానప్ప, ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షులు హెచ్.బి.హరిగోపాల్, ప్రధాన కార్యదర్శి పిఆర్. పెన్నప్ప, తాలుకా నాయకులు రాము, తాలుకా కార్యదర్శి తిప్పేస్వామి, గుమ్మఘట్ట ఇన్‌చార్జ్ సతీష్, కొత్తపల్లిన్న గోవిందు, రాయదుర్గం సాల్మన్, బిటిపి మారెన్న, గుమ్మఘట్ట పిడి వన్నూరప్ప, మంజునాథ, గోనబావి డీలర్ పాలవాయ్యి గురుస్వామి, తిప్పేస్వామి, మారెన్న, శివన్న, రవి పలువురు టిడిపి నాయకులు సోమవారం తహసీల్దార్ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రజలకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, 16వ తేదీ నుంచి ప్రతి గ్రామ భూ సమస్యల కార్యక్రమం నిర్వహణ ఉంటుందని తహసీల్దార్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనబావి దుర్గేష్, మారెన్నగౌడ, హనుమంతు, రామాంజి, గోపాల్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వారోత్సవాలు ప్రారంభం

హిందూపురం టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఆస్తి పత్రాలను అందచేస్తున్న వసుంధరదేవి

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తిపన్ను క్రమబద్ధీకరణ వారోత్సవాలను సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు ఆస్తిపన్ను క్రమబద్ధీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఆస్తిపన్ను చెల్లించని వారు అసెస్‌మెంట్ నెంబర్ చేయించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తిపన్ను చెల్లించవచ్చని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తమ ఆస్తులను భద్రపరుచుకునేందుకు ఇది మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, కౌన్సిలర్ డిఇ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచు, కార్యదర్శులకు శిక్షణ

హిందూపురం టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఒ, తదితరులు

హిందూపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నరేంద్ర గ్రామాలోన్ల మౌళిక వసతులు, పారిశుద్ధ్యం, గ్రామ పంచాయతీల అభివృద్ధి, తదితర అంశాలపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

హిందూపురం టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

బైక్‌ర్యాలీలో బిజెవైఎం నాయకులు

హిందూపురం పట్టణంలో సోమవారం బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి మరింత పెరగాలని ప్రధాని నరేంద్రమోడి వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతున్నారని ఇందులో భాగంగానే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ ఈ నెల 14, 15తేదీల్లో ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 11వవార్డు కౌన్సిలర్ అంజలి రమేష్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది

హిందూపురం టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఎంఇఒకు వినతిపత్రం అందచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

రాష్ట్రంలో అమలు జరిపిన సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. ఉపాధ్యాయుల అసంబద్ధ సర్దుబాటు ప్రక్రియను వ్యతిరేకిస్తూ సోమవారం ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిఒ నెంబర్ 117 రద్దు చేసి జిఒ ఎంఎస్ నెంబర్ 53 ప్రకారం టీచర్లను కేటాయించాలని ఫ్రీ పేరుతో పాటు 1 నుండి 5వతరగతి వరకు ఒకే పాఠశాలలు నడపాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని హైస్కూల్‌లో రెండు మీడియంలో సమాంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి, నాగరాజు, నారాయణస్వామి, ఆదినారాయణ, యుటిఎఫ్ బాబు, చెన్నకేశవులు, ఎస్‌టియు శ్రీనివాసులు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు - తహశీల్దార్

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

జెసిబి, ట్రాక్టర్ యజమానులతో సమావేశమైన తహశీల్దార్

మండలంలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ సౌజన్యలక్ష్మి హెచ్చరించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జెసిబి, ట్రాక్టర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్, ఏఎస్ఐ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమార్‌స్వామిరెడ్డి, ఏఎస్ఐ వెంకటరాముడు, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, వైస్ఎంపిపి ఆనంద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 16 నుండి రెవెన్యూ సదస్సులు

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

తహశీల్దార్ సౌభాగ్యలక్ష్మి

మండలంలోని పంచాయతీ కేంద్రాల్లో ఈ నెల 16 నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 16న సిరివరం, 17న మానేపల్లి, 20న కోడిపల్లి, 21న కొండూరు. 22న కంచిసముద్రం, 23న లేపాక్షి, 24న చోళసముద్రం, 27న కల్లూరు. 28న పులమతి, 29న మైదుగోళం పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్, రిజిస్ట్రార్, అటవీ, దేవాదాయశాఖ అధికారులు పాల్గొంటారని తహశీల్దార్ తెలిపారు.

పంచాయతీ విధులు, బాధ్యతలపై సర్పంచులకు శిక్షణ

లేపాక్షి, ఆగస్టు 12 ప్రభాతవార్త

సర్పంచులకు అవగాహన కల్పిస్తున్న ఏఒ సుదీంద్ర

పంచాయతీ సర్పంచులకు గ్రామాల అభివృద్ధిపై చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై ఎఒ సుదీంద్ర ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. సోమవారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో 1994 పంచాయతీ విధులు, పంచాయతీరాజ్ చట్టం గురించి సర్పంచులకు అధికారులు వివరించారు. పారిశద్ధ్య నిర్వహణ పంచాయతీలో చేపట్టాల్సిన బాధ్యతలు, పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసే విధానాలపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆదాయం, ఖర్చులను వివరించారు. గ్రామాల్లో వీధిదీపాల ఏర్పాటుపై చేపట్టాల్సిన విధులను పేర్కొన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంగా సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు

అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం మండలంలోని సర్పంచులు, పంచాయతీకార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామీణాభివృద్ధి పరిపాలనలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల దరికి చేర్చాలని ఆయన సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన...

రాయదుర్గం, ఆగస్టు 12 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న దృశ్యం...

బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను, బాల్య వివాహాల వల్ల మాతృ మరణాలు తదితర వాటిపై వైద్యాధికారి రమేష్, ఆరోగ్య బోధకుడు లక్ష్మీ నారాయణ అవగాహన కల్పించారు. సోమవారం పట్టణంలోని నాల్గోవార్డు సచివాలయ పరిధిలోని 17ఏళ్ల అబ్బాయికి మరియు 16ఏళ్ల అమ్మాయికి వివాహం జరిపించాలని తలపెట్టిన విషయాన్ని గుర్తించిన స్వచ్ఛ సంస్థ నిర్వాహకులు వివాహం జరిపించుకోకుండా అవగాహన కల్పించి మైనర్ బాల బాలికల వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని గణేష్(17)అబ్బాయికి కర్ణాటకలోని సిద్దాపురం గ్రామానికి చెందిన పదహారేళ్ల అంబిక అనే అమ్మాయితో పెళ్లి నిశ్చయమైందని, తాంబూలాలు కూడా ఇచ్చిపుచ్చుకున్నారని, ఈ నెల 25వ తేదీన పెళ్ళి చేయాలని నిశ్చయించారన్నారు. ఈ సమాచారాన్ని సిద్దాపురం పెద్దల ద్వారా తెలుసుకున్న స్వస్థ రాయదుర్గం సభ్యులు వారింటికి చేరుకుని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహాల వల్ల మాతృ మరణాలు జరుగుతాయని, కుటుంబాలు చిన్నాబిన్న మౌతాయని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అశ్విని, ఆరోగ్య పర్యవేక్షకురాలు శాంతకుమారి, హెడ్ సెక్రెటరి మమత, ప్రమీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేతన సంఘం ఏర్పాటు చేయాలని నిరసన

గుత్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త

కార్మికనాయకులు మాట్లాడుతన్న దృశ్యం

రైల్వే కార్మికులకు 8వ వేతన సంఘం తక్షణం ఏర్పాటు చేయాలని దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి రామాంజి నేయులరెడ్డి, చైర్మన్ నరసింహ, ఎడిఎస్ నారాయణలు డిమాండ్ చేశారు. సోమవారం టీ విరామ సమయంలో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ అలవెన్స్ 3 వేలు పెంచాలని, రైల్వేఆసుపత్రిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాదాఖలందర్, కృష్ణనాయక్, రంగనాయకులు, త్యాగరాజు, జాన్సన్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ నరసింహమూర్తి బాధ్యతలు స్వీకరణ...

గుమ్మఘట్ట, ఆగస్టు 12 ప్రభాతవార్త:

బాధ్యతలు తీసుకుంటున్న ఎంపడిఓ నరసింహమూర్తి

మండల ఎంపిడిఓగా నరసింహమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అన్నమయ్య జిల్లా పుల్లంపల్లికి బదిలీ అయ్యారు. అనంతరం సొంత జిల్లాకు బదిలీలు రావడంతో మళ్లీ గుమ్మఘట్ట మండల ఎంపిడిఓగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారం ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బాధ్యతలు తీసుకున్న ఏపిఒ....

రాయదుర్గం రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం ఏపిఒగా విజయభారతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె పామిడిలో ఏపిఒగా విధులు నిర్వహిస్తున్న ప్రస్తుతం రాయదుర్గంకు బదిలీపై వచ్చినట్లు వారు తెలిపారు. ఇక్కడ సిబ్బంది సహకారంతో, ప్రజల సహకారంతో ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించి వారికి అండగా ఉంటామని తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ.... ప్రస్తుతం రాయదుర్గం మండల ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న అల్లాబకాష్‌ను కర్నూలు జిల్లా ఆలూరుకు బదిలీ చేయడంతో శనివారం ఆయన బదిలీపై వెళ్లారు. ఆయనకు మండల కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి పూలమాలతో సత్కరించి వీడ్కోలు ఫలికారు. ప్రస్తుతం ఆయన స్థానంలో ఏఒ చిక్కన్నను ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా అధికారులు బాధ్యతలు అప్పజెప్పినట్లు వారు తెలిపారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

-హాజరైన వసుంధరదేవి

హిందూపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త

పూజలో పాల్గొన్న వసుంధరదేవి

వసుంధరదేవికి పుష్పగుచ్చం అందచేస్తున్న గుండుమల

పట్టణంలోని గాంధీచౌక్ వద్ద శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం తెల్లవారుజామున బ్రహ్మముహూర్త శుభవేళలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజలు, హోమాల్లో ఆమె పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా మడకశిర టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు జెఇ వెంకటస్వామి, అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, అంబికా రఘు, చంద్రమోహన్‌యాదవ్, ఇంజనీర్ సుధాకర్, నెట్టెప్ప, అమర్నాథ్, మంగేష్, రామాంజి, మున్సిపల్‌మాజీవైర్మన్ అనిల్‌కుమార్, తదితరులతో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, బేవనహళ్లి ఆనంద్, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగదు

-ఖండించిన డిఇ భూపతి

హిందూపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఎవరో తెర వెనుక నుండి ప్రేరేపిస్తే తనపై ఆరోపణలు చేయడం సరికాదని విద్యుత్‌శాఖ హిందూపురం డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి సోమవారం ఖండించారు. బాధ్యత కలిగిన వారు నిజనిజాలు తెలుసుకోకుండా తనపై నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఒకవేళ ఆరోపణలకు సాక్ష్యాలు వుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని ప్రకటించారు. విద్యుత్‌శాఖలోనే కొందరు ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలతో బురద చల్లేందుకు ఇతరులను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు.

పశుపతి నాథుడి విగ్రహం ధ్వసం

పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

ధ్వంసంకు గురైన పశుపతి నాథుడి విగ్రహం...

మండల పరిధిలోని చదం గ్రామసమీపంలో వెలసిన శ్రీ పశుపతి నాథుడి దేవాలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో చతుర్ముకి పశుపతినాథుడి విగ్రహం ధ్వషం చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో దేవాలయం తలుపులను పగులకొట్టి దేవాలయంలో క్షుద్రపూజలు నిర్వహించి చతుర్ముకి నంది విగ్రహాలను నల్ల వస్త్రంతో కళ్లుకట్టి క్షుద్రపూజలు నిర్వహించి వడ్డుపల్లి దిక్కున ఉన్న నంది విగ్రహాన్ని ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించేందుకు అర్చకులు వచ్చి చూడగా ధ్వషంకు గురైన విగ్రహాన్ని గమనించి గ్రామ పెద్దలకు మరియు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దేవాలయాన్ని సందర్శించి మూలవిరాట్ ధ్వషం చేసిన దుండగులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని, మరెన్నడు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేశారు. అలాగే దేవాలయం అర్చకులు మాట్లాడుతూ గతంలో కూడా ఇలా జరిగిందని, ఆ సమయంలో కూడా పోలీసు అధికారులను సంబందిత అధికారులకు తెలిపినా ఏమాత్రం పట్టించుకోలేదని, ఈ విషయంపై స్పందించి దోషులను శిక్షించాలని వారు తెలిపారు.



ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలిస్తున్న కాలవ శ్రీనివాసులు

ప్రారంభమైన శిక్షణా తరగతులు...

డి.హీరేహాళ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:

శిక్షణా తరగతులను నిర్వహిస్తున్న దృశ్యం...

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచులకు, పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ రఘునాథ్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా నిధుల బాధ్యతలు, పంచాయితీరాజ్ చట్టము గురించి వారికి తెలియజేశారు. అలాగే పారిశుద్ధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణ, గ్రామపంచాయితీ పాత్ర గ్రామ పంచాయితీఅభివృద్ధి ప్రణాళికగురించి సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు,పంచాయిత

03ATP12_03ATP12.qxd 12-08-2024 PM 11:19 Page 1

ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 115 ఫిర్యాదుల స్వీకరణ - జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి

ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారక వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 115 ఫిర్యాదులు అందాయ న్నారు. వీటిల్లో కొంత మంది విలువైన స్థలాలను ఫోర్జరీ డాక్యుమెంట్లు సృ ష్టించి భూములు కబ్జా చేయడంపై, సైబర్ నేరాల భారినపడడంపై ఫిర్యా దులు స్వీకరించామన్నారు. బా ధితు లు ఇచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడు తామని ఎస్పీ పేర్కొన్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహ రించి సమస్యలు సృష్టించా లనుకుంటే ఎవర్నీ ఉపేక్షించమన్నారు.

సమస్యలను వింటున్న ఎస్పీ మురళీ కృష్ణ

గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతం ప్రజాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- శిక్షణా తరగతులను ప్రారంభించిన ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తూనే గ్రామీణాభివృద్ధి, ప్రజా భ్యున్నతికి పాటుపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణల ద్వార గ్రామపంచాయతీలు సాధించాల్సిన గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మూడురోజుల పాటు సర్పంచులు, కార్యదర్శులకు జరుగనున్న శిక్షణా తరగతులను సోమ వారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎంపిడిఓ డి.ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం ఆర్థికా భివృద్ధి లక్ష్యాన్ని సాధించటం కోసం రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్ ప్రకారం 29 అంశాలను అమలు చేయటం గ్రామపంచాయతీల బాధ్యత అని ఈనేప థ్యంలో విధులు బాధ్యతలు అధికారాలు లక్ష్యాలపై ప్రభుత్వం సర్పం చులు, కార్యదర్శుల్లో అవగాహన పెంపొందించేందుకు శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని తెలియజేశారు. అనంతరం ఈఓఆర్‌డి శశికళ ఆధ్వర్యంలో శిక్షకులు షామీర్, మునీంద్ర, షేక్షావళి, రాజశేఖర్‌లు చిన్నతరహా అటవీ ఉత్ప త్తులు, ఆహార ప్రాసెసింగ్, చిన్నతరహా పరిశ్రమలు, రోడ్లు, కల్వర్టులు, వంతె నలు, ఫెర్రీలు, జలమార్గాలు, ఇతర రాక పోకలు విధానాలు, వ్యవసాయం వ్యవసాయ విస్తరణ, పశు సంవర్ధన, పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, ఖాదీ గ్రామీణ కుటీర పరిశ్రమలు, ఇంధన, పశుగ్రాసం, చిన్నత రహా నీటిపారుదల, సాగునీటి నిర్వాహణ, నీటి వాలు అభివృద్ధి, భూమి అభివృద్ధి, భూ సంస్కరణల అమలు, భూముల ఏకీకరణ, భూసార పరీక్షలు, సామాజిక అడవులు తోటల అభివృద్ధి, సాంప్రదా యేతర ఇంధన వనరులు, మంచినీటి సరఫరా, గ్రంథాలయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ విద్యు దీకరణ, విద్యుచ్ఛక్తి పంపిణీ, మార్కెట్లు సంతలు, సామాజిక ఆస్థుల నిర్వా హణ, విద్య ప్రాథమిక సెకం డరీ పాఠశాలలు, సాంకేతిక శిక్షణ, వృత్తి పరమైన విద్య, వయోజన ఆయ నిత విద్య, స్త్రీ శిశు అభివృద్ధి, కుటుంబ సంక్షేమం, ఆసుపత్రులు, ప్రాథ మిక ఆరోగ్ య కేంద్రాలు, డిస్పెన్స రీలతో సహా అరోగ్యం, పారిశుద్ధ్య ము, గ్రామీణ గృహ నిర్మాణం, దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు, సాంఘీక సం క్షేమం, ప్రత్యేక ప్రతిభా వంతులు, బలహీన, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూ ల్డ్ తెగల సంక్షేమం, ప్రజాపంపిణీ వ్యవస్థపై అవగాహణ కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామంపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపిడిఓ డి.ప్రభాకర్.

ప్రతి వ్యక్తికి గ్రామ పంచాయితీ ద్వారా తాగు నీరు అందించండి - ఎంపికి యోగేశ్వరి

శింగనమల, ఆగస్టు 12 ప్రభాతవార్త

.గ్రామ పంచాయితీ ద్వారా ప్రతి వ్యక్తికి తాగునీరు అందించాలని ఎంపిపి యోగేశ్వరి పంచాయితీ కార్యదర్శిలకు గ్రామసర్పంచులకు తెలిపారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నిర్మల కుమారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సర్పంచులకు పంచాయితీ కార్యద ర్శిలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎంపిపి యోగేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. ప్రజలకు గ్రామ పంచాయితీ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిం చాలని, గ్రామంలోని ప్రతి నీటి ట్యాంకును 15 రోజులకోసారి బ్లీచింగ్ పౌడర్‌ట శుభ్ర పరచాలన్నారు. పారిశుద్ధ్యం గ్రామాల్లో చాలా ముఖ్యమని ఆమె తెలిపారు. అనంతరం ఎంపిడిఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ.. పంచా యి తీ కార్యదర్శిలకు గ్రామ సర్పంచులకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయితీలలో మౌలిక వసతులు కల్పించా లని గ్రామాల్లో టాయిలెట్లను వాడుకలోకి తీసుకురావాలని స్మశాన వాటికలు శుభ్ర పరిచి వాటిలో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వీధి లైట్లు సైతం ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు. అలాగే రోడ్డు నిర్మాణం, మరమ్మత్తులు, గ్రామ పం చాయితీ ద్వారా చేయాలని, జనన మరణ నమోదు చేయడం, పుట్టినా మరణించినా 21 రోజుల్లో ఉచితంగా మరణ, జనన దృవీకరణ పత్రాలు అధి కారులు ఇవ్వాలని ఆమె తెలిపారు. వైద్యాధికారులు, పంచాయితీలతో కలిసి ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని తప్పక నిర్వహించాలన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పం చు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఈఓ ఆర్డి మురళీ కృష్ణ, మండల పరిధిలోని సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి

శిక్షణకు హాజరైన పంచాయితీ కార్యదర్శిలు సర్పంచుల

అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపివేయాలి

- 117 జీవో రద్దు తర్వాతనే సర్దుబాటు జరపాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

అసంబద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయ సర్దుబాటును పూర్తిగా పోర్టో వ్యతిరేకిస్తోందని చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, మ ఈడియా కన్వీనర్ గరికపాటి సురేష్, సంయుక్త కార్యదర్శిలు ఎస్.పెద్దన్న, వెంకటరెడ్డి, బృం దబాన్ డొలై, సోమరౌతు శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మ ఆగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో తెలిపారు. స్రుతం చేస్తున్న ఉపాధ్యాయ సర్దుబాట్లకు శాస్త్రీయత లేదని తెలిపారు. అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపివేయాలన్నారు. 117 జీవో రద్దు తర్వాతనే సర్దుబాటు జరపాలని కోరారు. అసంబద్ధ నిర్ణయాలతో ముందుకెళ్తే ఉద్యమి ంచక తప్పదన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావే శాన్ని నేరుగా విద్యాశాఖ మ ంత్రితో ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్టి విద్యార్థులకు డిఎస్సీ ఉచిత కోచింగ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

డిఎస్సీ, 2004 కోచింగ్ కొరకు స్కూల్ అసిస్టెంట్, యస్‌జిటి ఉద్యోగాల పోటీ పరీక్షల కొరకు గిరిజన అభ్యర్థులకు రెండున్నర నెలలపాటు శిక్షణ కొరకు ఈ క్రింది కనబరిచిన విద్యార్హతల ఆధారంగా ఎస్‌టి అభ్యర్థుల నుంచి దరఖాస్తు డిగ్రీ, బిఈడి, డిఈడి/టిఇటి పరీక్ష, వయస్సు/మెరిట్ ఆధారముగా స్వీకరించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఫారములు కొరకు గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయము, పెన్నార్ భవనము, అనంతపురంలో లభించును. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 13 సాయంత్రం 5:00లోపు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, పెన్నార్ భవనము, అనంతపురంలో ఇవ్వవలెను.

శ్రీసాయి బాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా 132వ నేషనల్ లైబ్రరీయన్స్ డే నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయి బాబా నేషనల్ డిగ్రీ కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో డా.సి.ప్రభాకర్‌రాజు ఆధ్వర యంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు, పద్మశ్రీ ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతపురం ఈ నేషనల్ లైబ్రేరియన్స్ డే గురించి కళాశాల సెక్రెటరీ డాక్టర్ నిర్మలమ్మ మాట్లాడుతూ.. ప్రతి సంవస్రం ఆగస్టు 12న నేషనల్ లైబ్రరీయన్స్ డే జరుపుకోవడం ఆనవాయితీ. ఈ నేషనల్ లైబ్రరీయన్స్ డే పద్మ శ్రీ ఎస్.ఆర్.రంగనాథన్ జన్మదినం అని ఆమె తెలిపారు. అనంతరం జనరల్ నాలెడ్జి టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, జిసి.మెంబర్ డా.రవీంద్ర, లైబ్రేరియన్ డా.సి.జయ రాముడు, లైబ్రరీ కమిటీ సభ్యులు బివివిఎస్ మహేష్, బిఎస్ఎల్ఎన్ రాజకిషోర్, లైబ్రరీ సిబ్బంది పి.రఘునాథరెడ్డి, పి.భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దుబాటును ఆపివేయాలని ఎఫ్‌పిటిఓ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

పని సర్దుబాటును ఆపివేయాలని అనంతపురం ఎంఈఓకి ఎమ్మార్సిలో ఎఫ్ఎపిటిఓ తరపున మెమోరాండం ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో ఎఫ్పిటిఓ కో చైర్మన్ పెద్దన్న, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎన్.రమణారెడ్డి, లింగమయ్య, నాయకులు బి.ఫణిభూషణ్, తులసిరెడ్డి, శ్రీనివాసులు, ఆర్.కె.నాయుడు, ఓబులేసు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్కేటింగ్ ఛాంపియణ్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన హెత్విక రెడ్డి

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో ఈ నెల 7-11 వరకు పొల్లాచి, తమిళనాడులో జరిగిన పోటీల్లో రజత పథకం సాధించి ఔరా అనిపించే విధంగా ప్రతిభ కనబరిచింది. ఎన్‌టిఆర్ రోలింగ్ స్కేటింగ్ అకాడమీలో కోచ్ ఆంజినేయులు దగ్గర శిక్షణ తీసుకుంటుంది. కోచ్ ఆంజినేయులుకు తల్లిదండ్రుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన డి.ప్రభాకర్

పామిడి, ఆగస్లు 12 ప్రభాతవార్త

ఎంపిడిఓగా డి.ప్రభాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న డి.ప్రభాకర్ అన్న మయ్య జిల్లాకు బదిలీపై వెళ్ళిన విషయం తెలిసిందే. రాష్ట్రం లో అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల విధులకు వెళ్ళిన ఎంపిడిఓలు ఇదివరకు విధు లు నిర్వహించిన ప్రాంతాల్లో రిపోర్లు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయటంతో అందుకు అనుగుణంగా అనంతపురం జడ్పీ ఇన్‌చార్జ్ సిఈఓ ప్రభాకం రావు అనంతపురం జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు ఎన్నికల నిర్వాహణలో బాగ ంగా బదిలీపై వారికి తిరిగి ఇదివరకూ వారు విధులు నిర్వహించిన మండ లాలను కేటాయిస్తూ వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో డి.ప్రభాకర్ పామిడి ఎంపిడిఓగా తిరిగి బాధ్యతలు చేపట్టారు. మండ లంలో చేపట్టిన చేపట్టబోయే అభివృద్ధి పనులపై గ్రామపంచాయతీల కార్యద ర్శులు, గ్రామీణ ఉపాధిహామి పథకం ఉదో గులతో సమీక్షిస్తుండటం గమనార్హం.

డి.ప్రభాకర్

పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సాదించాలి

సమావేశంలో పాల్గొన్న ఎంపీడిఓ తేజోత్స్న,ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, ఆగస్టు 12 ప్రభాతవార్త

పారిశుద్ధ్యం వ్యర్థ పదార్థల పై ప్రత్యేక దృష్టి సాదించాలని ఎం పీడిఓ తేజోత్స్న,ఎంపీపీ దాసరి సునీత అన్నారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజాపరి షత్ కార్యాలయంలో పంచాయి తీ కార్యదర్శులు, సర్పంచులకు మూడురోజుల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు

ఈ సంద ర్భంగా వారు శిక్షణా కార్యక్రమంలో మాట్లడుతూ మెదటి రోజు శిక్షణా కార్యక్రమంలో రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమంలో పారి శుద్ధ్యం వ్యర్థపదార్థల నిర్వహణ,గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల అంశాలపై శిక్షణా కార్యక్ర మంలో చర్చించారు. అనంతరం డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ పై సంబం దించి ప్రతిజ్ఞ చేయ డమైనది.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈఓఆర్డి దామో దరమ్మ, విస్తరణ అదికారి,పి.ఆర్,ఆర్‌డి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అదికారులు, సర్పంచులు పార్వతి ,శ్రీనివాసు, రాములమ్మ, నరసమ్మ,సుధాఖరురెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

జీఓ నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

జిఓ 117ను తక్షణమే రద్దు చేసి, ఆంగ్ల మాధ్యమంతోపాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని పురస్కరించి, పదోన్నతులు కల్పించి పని సర్దుబాటు చేయాలి. అదే విధంగా ఒకే మేనేజ్‌మెంట్‌లో పని సర్దుబాటు చేసి మిగిలిన పోస్టులకు ఇతర మేనేజ్మెంట్ వారిని తీసుకోలి. ఏప్రిల్ 30లో పదవీ విరమణ చేయు వారిని తొలగించి పని సర్దుబాటు చేయాలి.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అమానుషం

- హిందువులపై దాడులను నిరశిస్తూ హిందూ చైతన్య వేధిక ర్యాలీ

పామిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త

బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనల్ల హిందువుపై నిరసన కారులు దాడులకు పాల్పదుతుండటం అమానుషం అని హిందూ చైతన్య వేధిక నందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జోజోడే కుమార్ అభివర్ణించారు. బంగ్లాదేశ్‌లో నిరసనకారుల దాడుల నుండి హిందువులకు రక్షిణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాయంత్రం హిందూ చైతన్య వేధిక ఆద్వర్యం లో హిందువులు భారీ ర్యాలీ చేపట్టారు. బంగ్లాదేశ్‌లో నిరసనకారులు ప్రజా స్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తూ హిందువులపై దాడులు చేస్తుంటం ధుర్మార్హం అన్నారు. అక్కడి దేశ జనాబాలో 8 శాతం ఉన్నటువంటి హిందువులు అనాదిగా ప్రధానమంత్రి షేక్ హజీనాకు మద్దతుగా నిలువటమే వారిపై దాడులు హిందూ దేవాలయాల కూల్చివేత హింసాత్మక సంఘటనలు చోటుచేసు కుంటున్నాయని తెలియజేస్తూ షేక్ హజీనా ప్రభుత్వం కూలిపోయి నూతన ప్రభుత్వం ఏర్పాడ్డప్పటికీ దాడులు ఆగకపోవటం ఎంతవరకూ సమం జసమని ప్రశ్నించారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు దేవాలయాలకు రక్షణ కరువైందని వెంటనే నూతన ప్రభుత్వం స్పందించి దాడులను అరికడుతూ హిందువులకు రక్షణ కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. హిందూ చైతన్య వేధిక సంగంశెట్టి విశ్వనాథ్, అడ్వకేట్ సురేంద్రకు మామర్, పట్రా శ్రీనివాసులు, అంజినాయక్, దత్త భోగేశ్వర విశ్వనాథ్, నల్లప్ప, పుల్ల చౌడయ్య, జవల్కర్ శ్రీనివాసరావు, ముకుందరావు, బొమ్మో మోహన్, రాజశేఖర్, మంజూనాథ్, ఉత్తర్కార్ పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో దాడులను నిరశిస్తూ ర్యాలీ చేస్తున్న హిందువులు.

హెచ్ఆర్, జడ్ఎంలపై చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన 108 సిబ్బంది

అనంతపురం కల్చరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో హెచ్ఆర్ బ్రహ్మం, జడ్ఎం రాకేష్‌లు తమను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని 108 సిబ్బంది ఆర్.సుంకన్న (ఏఈఎంఎస్ 14713), నల్లబోతుల జయకృష్ణలు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు సోమ వారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 108 వాహనంలో గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తు న్నా ము. అయితే అధికారులు తమపై లేనిపోని నింధలు మోపి ఇబ్బందులకు గురి చేస్తు న్నారన్నారు. గత నెల జులై 5వ తేదిన వజ్రకరూరు మండలం గూళ్య పాళెం గ్రామం నుంచి రెగ్యులర్ డయాలసిస్ పేషెంట్‌ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తున్న సమయంలో మార్గ మధ్యంలో నాకు రెండుసార్లు వాంతులు కావడంతో అందులోనూ డయాలసిస్ పేషంట్‌కు హెచ్ఐవి పాజిటివ్ కావడంతో పై అధికారికి నా సమస్యను ఓఈకి వివరించాను. అయితే ఓఈ సురేష్ నా సమస్యను అర్థం చేసుకొని 108 వాహనంలోని పైలెట్ క్యాబిన్ వద్ద కూర్చోమని సలహా ఇచ్చారు. ఆయన సలహా మేరకే నేను 108 వాహనంలో పైలట్ పక్కన కూర్చుని ఉన్నానని, అయతే దీన్ని కూడా పెద్ద తప్పుగా చూపి ంచి తనను హెచ్ఆర్ బ్రహ్మం, జడ్ఎం రాకేష్‌లు అనేక ఇబ్బ ందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ఈ చిన్న తప్పి దానికి తన ను వేరే మండలానికి బదిలీ చేస్తాను అక్కడ వెళ్లి నువ్వు డ్యూటీ చేసుకో అంటూ బెదిరిస్తు న్నారని, లేకుంటే నెలలోపు తనకు డబ్బులు ముట్టచెబితే ఇక్కడే ఎటు వంటి ఇబ్బందులు లేకుండా డ్యూటీ చేసుకోవచ్చని సలహా ఇస్తున్నా రన్నారు. నువ్వు మాకు ముడుపులుగా ఇస్తానన్న డబ్బును ఎలాంటి ఆన్‌లైన్ పేమెంట్ కానీ చేయకుండా ఓఈ కొండారెడ్డి ద్వారా తనకు చేర్చాలని తెలిపా రన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పదుతున్న హెచ్ఆర్ బ్రహ్మం, జడ్ఎం రాకేష్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు తగిన న్యాయం చేయాలని కోరారు.

కలెక్టర్‌కు విన్నవిస్తున్న 108 సిబ్బంది

మూడు రోజులపాట కొనసాగిన సర్పంచుల,కార్యదర్శుల శిక్షణ తరగతులు

అనంతపురం రూరల్,ఆగస్టు12ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలంలోని సర్పంచులకతోపాటు గ్రేడ్ 1 నుంచి 5 వరకు గల పంచాయితీ కార్యదర్శులకు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆదేశాల మేరకు మూడు రోజులపాటు గ్రామాల్లోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ వై. పుల్లయ్య తెలిపారు.

సోమారం మూడు రోజుల శిక్షణ తరగతుల భాగం గాలో మొదటీ రోజు ఎంపిడిఓ అధ్యక్షతన ఈఓఆర్‌డి ముత్యాలరెడ్డి మండలంలో ని వివిధ గ్రామ సర్పంచులు,గ్రేడ్ 1 నుంచి 5 పంచాయితీ కార్యద ర్శులు ఈ శక్షణ కార్యక్రమనికి హాజరైయ్యారు.ఈ శిక్షణ తరగతుల్లో పంచా యితీల్లో వివిధ విషయాలపై సర్పంచులకు,కార్యదర్సులకు వివరించారు. ఈకార్యదర్శులుఅశోక్‌బాబు, మహేశ్వరరెడ్డి, ప్రేమ్‌కుమార్, యు.హిదయ తుల్లా, సర్దార్‌లి, నరవసింహరెడ్డి మల్లికార్జునరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

.ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయండి

- ఎపి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల,

ఆగస్టు 12 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వర్షం లేక రైతులు వేరుశనగ పంటను విత్తుకోలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహ శీల్దారు కార్యాలయంలో తహశీల్దారు బ్రహ్మయ్యకు వారు వినతిపత్రం అంది ంచారు. ఈస ందర్భంగా ఏపి రైతు సంఘం నాయకులు మాట్లాడు తూ.. రైతులకు పెట్టబడి సాయం 20వేలు తక్షణమే అందించాలని ప్రత్యా మ్నాయ విత్తనాలు, పెసరు, అల సంద, ఉలవ, సజ్జ, జొన్న, కొర్ర విత్తనాలను పం పిణీ చేయాలన్నారు. 90 శాతం సబ్సిడితో రైతులకు ఎరువులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం మండల కార్యదర్శి భయన్న, వెంకట రెడ్డి, నారప్ప, మునిస్వామి, రామసుబ్బారెడ్డి, చెన్నప్ప, కోనప్ప, జయరామి నాయక్, రామాం జినేయులు, నాగరాజు, ఆచారి, సిద్దన్న, దైవయత్నం తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అనంతపురం జిల్లా నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక ఆహ్వానం

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 15వ తేది న్యూ ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే వేడుకలను నిర్మలమ్మకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపిక కావడం జరిగింది. మన జిల్లాకి రావడం సంతోషం. అనంతపురం జిల్లా మ హిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీదేవి, అనంతపురం అర్బన్ సిడిపిఓ సి.లలితమ్మ, అంగన్‌వాడీ వర్కర్ నిర్మలకి శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదుగురు మాత్రమే ఎంపికయ్యారన్నారు. వీరిలో నిర్మలమ్మ ఒకరు. ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అనంతపురం జిల్లా నుంచి అనంతపురం అర్బన్ ప్రాజెక్టు నేతాజీ కాలనీ అంగన్‌వాడీ కార్యకర్తగా నిర్మలకి ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవడం జరిగింది.

ఆహ్వానం అందిన నిర్మలమ్మ

బాలిక కుటుంబానికి అండగా ఉంటాం.. ఆదుకుంటాం

- మృతురాలి కుటుంబానికి టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఆర్థిక సహాయం

బాలిక కుంటుంబ సభ్యులకు అర్థిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం

పామిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండిపురం గ్రామానికి చెం దిన వన్నెపోగుల ఓబులేసు కు మార్తె మానస గత 4 రోజుల క్రితం పాము కాటుకు గురై సో మవారం అనంతపురం ప్రభు త్వాసుపత్రిలో చికిత్స పొందు లూ మృతి చెందింది. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకున్న టిటిపి నేత ఆర్.ఆర్.రమేష్ శ్రేణులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. బాలిక మానస మృతి చెందటం బాధాకరం అంటూ టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ రూ.5 వేలు, గ్రామానికి చెందిన నరసప్ప రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఆందోళన చెందవ ద్దని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ అండగా ఉంటుందని బాలిక తండ్రి వన్నెపోగుల ఓబులేసుకు భరోసా ఇచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ నిర్మలాకుమారి

.శింగనమల,

ఆగస్టు 12 ప్రభాతవార్త

.శింగనమల ఎంపిడిఓగా సోమవారం నిర్మలాకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా కడప జిల్లాకు బదిలీపై వెళ్లి నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగ

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్..

- కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే

- ప్రతి రోజు ఒక్కొ మండలంలో గ్రీవెన్స్.. ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిచిన పరిటాల సునీత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సోమ వా రం వినూత్నంగా, ప్రజల వద్దకే వెళ్తున్నారు. ప్రతిరోజు, ప్రజ లు సమస్యలు చెప్పుకునేందుకు, నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు వెంకటాపురం లేదా అనంతపురం తరలి స్తున్నా రని ఇది ప్రజలకు ఒకింత భారంగా మారిందని, అందుకే ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని, ఎమ్మెల్యే పరిటాల సునీత భావిం చారు. ఇందులో భాగంగా తొలిరోజు, సోమవారం, చెన్నేకొ త్తపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక మాన్ని నిర్వహించారు.

మండలంలోని వివిధ గ్రామల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరితో నేరుగా, ఎమ్మెల్యే సునీత మాట్లాడి వారి సమస్యలు తెలు సుకున్నారు. ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమిం చారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ ఆన్లైన్‌లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయారు. తమ భూము లు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేం దుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వలేదని కొందరు.. గతంలో వచ్చే పింఛన్లను తొల గించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విష యంలో కూడా ఇలాంటి ఫజర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలు వురు వినతులు అందజేశారు. చెన్నే కొత్తపల్లి గ్రామంలో పశు వుల సంత ఏర్పాటు చేయాలని, బిసి కాలనీలో ఆలయ నిర్మాణం, స్థానిక ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, వైద్యులను నియమించాలని ప్రజ లు ఎమ్మె ల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. తాగునీటి సమస్య, నూతన గృహాలు మంజూరు తదితర సమస్యలు ఎక్కువగా కని పించాయి. వీటిలో కొన్నింటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశించారు. మరికొ న్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్‌కు సంబ ంధించిన అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపడు తామని, ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇక నుంచి ప్రతి మండలంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, ప్రజలు వారి, వారి, మండలానికి వచ్చినప్పుడు సమ స్యలు చెప్పుకోవచ్చన్నారు. మంగళవారం రోజు కనగానపల్లిలో ప్రజా సమ స్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి:

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రజలకు ఎప్పటికీ గుర్తుండి పోయేలా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఆగస్టు 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే ముఖ్యఅతిథులు, స్వాతంత్ర సమరయోధులు, మీడి యా ప్రతినిధులు, ప్రజానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, మైదానంలో 10 ప్రభుత్వ శాఖలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను ముస్తాబు, బ్యారికేడ్స్, వాహనాల పార్కింగ్, సెక్యూరిటీ చర్యలు, వేదిక, సౌండ్ సిస్టం, సెట్టింగ్, షామియానా, త్రాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ముఖ్యఅతిథులు ప్రసంగం, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై శకటాల ఏర్పాటు, విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలపంపిణీ,

అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

కలెక్టరేట్‌ను విద్యుదీపాల అలంకరణతో ముస్తాబు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఎఎస్‌పి విష్ణు, డిఎస్‌పి వాసుదేవన్, ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశల్దార్ అనుపమ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌అండ్‌బి ఎస్ఇ సంజీవయ్య, వివిశాఖల అధికారలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినప్పుడు విజ్ఞతతో వ్యవహరించండి

- కులాలు,మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టకండి

- జిల్లాఎస్పీ కెవి.మురళీకృష్ణ

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి

ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రాం తదితర సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినప్పుడు విజ్ఞతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ విజ ్ఞప్తి చేశారు. అనాలోచితంగా పోస్టులు పెట్టడం వల్ల జరిగే కీడును గుర్తించాలన్నారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టవద్దని సూచించారు. వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసే విధంగానూ పార్టీల మధ్య చిచ్చులు పెట్టేలాంటి పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. మ హిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించబోమన్నారు. సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షిం చేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకో వాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని నిర్దేశించు కున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉన్నామని ఇతరులచే గుర్తింపు పొందేందుకు విద్వే షాలు రెచ్చగొడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నెటిజనులను హెచ్చరించారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కెవి.మురళీ

ఉచిత డిఎస్సీ, టెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 12 ప్రభాతవార్త:

అత్యంత వెనుక బడిన ప్రాంతం రాయదుర్గం నియోజకవర్గం అని, ఇక్కడ బిసిలు, మైనార్టీ, ఎస్సీలు తదితర సామాజిక వర్గాల వారు పేదరికంలో ఉన్నారని, ఇలాంటి వారు కష్టపడి చదువుకొని ఉద్యోగ అన్వేషనలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈనెల 18వ తేదీలోపు ఉచిత డిఎస్సీ, టెట్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 500మందికి ఉచిత డిఎస్సీ, టెట్‌లో శిక్షణ ఇప్పించాలని బావించామన్నారు. ఈ శిక్షణకు స్వచ్ఛం దంగా దాతలు ఎవరైనా సహకరిస్తే వారి సహకారంతో శిక్షణ అందిస్తా మన్నారు. సుమారు 100రోజులకు పైగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కొక్క సబ్జెట్ పై అధ్యాపకులను తీసుకువచ్చి బోదనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వివిధ రకాల సబ్జెట్‌ల్లో ప్రావిణ్య ఉన్న బోధకులను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో గురించి విజయవాడ, నూజివీడు, హైదరాబాదు తదితర ప్రాంతాల నుండి ఇక్కడికి తీసుకువచ్చి వారి నుండి ఒక్కొక్క సబ్జెట్ 8 రోజుల నుండి 10రోజుల పాటు బోది స్తారన్నారు.వారు సబ్జెక్టు పూరి ్తచేసి ఉదయం 9గంటల నుండి సాయంకాలం 6గంటల వరకు బోధనను కొసాగిస్తారన్నారు. అభ్యర్థులకు ఎదురైయే సందేహాలను కూడా చెబుతార న్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని టెక్స్‌టైల్స్ పార్కులో నిర్వహి ంచామన్నారు. రాయదుర్గం నియోజక వర్గం నుండి 157మంది ఉపా ధ్యాయపోస్టులు దక్కించుకోవాలన్నది ఆకాంక్ష అన్నారు. చంద్రబాబు నాయు డు కూటమి నేతగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి రోజే మెగా డిఎస్సీపై సంతకం చేశారన్నారు. 16వేల పోస్టులను ఎన్డీఏ ప్రభుత్వం భర్తి చేయబోతోందన్నారు. కావున ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తు పత్రాన్ని చూపు తున్న ఎమ్మెల్యే కాలవ

మా సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే దగ్గుపాటి ఉపాధ్యాయ సంఘాల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

తమ సమస్యల్ని పరిష్కరిం చాలటూ పలు ఉపాధ్యాయ సం ఘాల నాయ కులు అర్బన్ ఎమ్మె ల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. టీఎస్ యూఎస్, ఎస్‌టా ్యయు, ఏపిటిఎఫ్, ఎస్‌సిఎస్‌టి యుస్, యూటిఎఫ్‌తో పాటు పలు ఉపా ధ్యాయ సంఘాల నాయ కులు అర్బన్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసి తమ సమస్యల్ని వినిపించారు. ఉపాధ్యా యుల సర్దుబాటుపై ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పున:పరిశీ లించాలని కోరారు. ఎటువంటి సమీక్షలు నిర్వహించకుండా ఆగమే ఘాల మీద ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళ పరుస్తూ నిర్ణయం తీసుకు న్నారన్నారు. ప్రధానంగా యువగళం పాదయాత్రలో 117 రద్దు చేస్తూ అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేస్ చెప్పారని అయితే జీఓ రద్దు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ యూని యన్ సభ్యులు ఫణిభూషణ్, సురేష్‌కుమార్, ఏపిటిఎఫ్ నాయకులు ఓబులేసు, భాగ్యరాజ్, యూటిఎఫ్ సంఘం నాయకులు నాగేంద్ర, శేషు, టిఎన్‌యుఎస్ సంఘం నాయకులు నాగభూషణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన వ్యవసాయ శాఖ అధికారులు

రామగిరి,

ఆగస్టు 12 ప్రభాతవార్త

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతని వెంకటాపు రంలోని క్యాంపు కార్యాలయం లో రాప్తాడు, రామగిరి మండ లాల వ్యవసాయ శాఖ అధికా రులు, నననకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యిని, ఉపా ధ్యాయులు గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది.

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

.ఢిల్లీలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అనంతపురం యువతి

అనంతపురం న్యూటౌన్,

ఆగస్టు 12 ప్రభాతవార్త

దేశ రాజధాని ఢిల్లీలో భారత ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర వేడుకలకు నెహ్రూ యువకేంద్రం అనంతపురం వారు విజయ నగర్ లా కాలేజీకి చెందిన డి.మహి మకు అవకాశం కల్పించారు. ప్రతి సం వత్సరం భారతప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర యు వజన వ్యవహా రాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఉత్తమ యువతకు అవకాశం కల్పిస్తుందన్నారు.

ఎంపికైన యువతి డి.మహిమ

జగన్‌రెడ్డి పేదవాడి నోటి దగ్గర కూడు లాగాడు

- బళ్లారి బైపాస్‌లో అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అన్నా క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

.పేదలకు మూడు పూటలా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను తన అహంకా రంతో జగన్‌రెడ్డి మూసివేయించారని, ఆ పాపం కచ్చిత గా అనుభవిస్తాడని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని బళ్లారి బైపాస్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆయన పరిశీలి ంచారు. 2019 నుంచి అన్న క్యాంట ీన్లు మూసి వేసిన నేపథ్యంలో అవి అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక వాటిని మరమ్మత్తులు చేయిం,ఇ పూర్వ స్థితికి తీసుకొచ్చారు. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి సోమ వారం వాటినిపరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హరిబాబు, మున్సిపల్ ఈఈ సూర్యనారాయణ, ఏఈ శంకర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకట నారాయణ, టిడిపి నాయకులు రాయల్ మధు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, మహిళా నాయ కురాలు రాయల్ మధు, తెలుగు యువత రాష్ట్ర అధికార త్రపినిధి సాకే లక్ష్మి, నరసింహా, రాయల సీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు తొండ ్పాటి రమేష్ బాబు, మైనార్టీ నాయకుడు తాజు ద్దీన్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూ రప్ప, బిసి సంఘం నాయకులు జోగి రాజేంద్ర, మాజీ కార్పోరేటర్ మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు గోళ్ల సుధాకర్‌నాయుడు, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్‌రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిబి డ్యాం సేఫ్టీ ఎలాంటి ఇబ్బంది లేదు ..

- నీటి పారుదల నిపుణుడు కన్నయ్య నాయుడు

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో

.తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు కావడం దురదృష్టకరం. నీటి పారు దల నిపుణుడు కన్నయ్య నాయుడు వెల్లడించారు. అయినా తుంగభద్ర ప్రాజెక్టు సేఫర్టీకి ఎలాంటి ఇబ్బంది లేదు అని స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సాధారణంగా 45 ఏళ్ల తర్వాత ప్రాజెక్టు గేటు మార్చాలి. తుంగభద్ర ప్రాజెక్టు నిరిర్మంచి 70 ఏళ్లు అవుతోంది అన్నా రు. నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులలో ఇలాగే గేట్లు మార్చారు. ఇప్పటిదాకా టిబి డ్యాం గేట్లు ఎందుకు గేట్లు మార్చలేదో చూడాలి అని కన్నయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

సీట్ల కోసం మధ్యవర్తులను నమ్మవద్దు

- ఎమ్మడి జిల్లా డిసిఓ మురళీకృష్ణ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

అనంతపురం, 'సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సెక్రెటరీ ఆదేశాలు ప్రకారం గత జులై 31వ తేది నాటికి అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి అయిందని, 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ ఎక్కడ ఖాళీలు లేవని అంబేద ్కర్ గురుకులాల ఉమ్మడి జిల్లా డిసిఓ అంగడి మురళ్ళకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం కోసం బిఆర్‌జిసిఇటి-2024 ప్రవేశ పరీక్ష నిర్వహించి అందులో మెరిటట్ లిస్ట్ ప్రకారం సీట్లను భర్తీ చేశామన్నారు.

వర్క్ అడ్జస్టెంట్ ప్రక్రియ బహిష్కరణ

- ప్యాప్టో నేతలు

ఎంఈఓ వెంకటస్వామికి విన్నవిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్యాప్టో పిలుపు మేరకు అనంతపురం రూరల్ మండల కేంద్రంలో ప్యాప్టో జిల్లా చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్ సెక్రెటరీ జనరల్ లింగమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ చాలా అసంబద్ధాలతో అశాస్త్రీయంగా ఉందని ఉపాధ్యాయ సంఘాలు చెప్పినటువంటి ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఈప్రక్రియను అత్యవసరంగా చేపట్టడం అప్రజాస్వామికమని గ్రామీణ విద్యా రంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రాథమిక విద్యను అతలాకుతలం చేస్తున్న జీవో నెంబర్ 117ను రద్దు చేసేంత వరకు సర్దుబాటు ప్రక్రియ చేపట్టడానికి వీల్లేదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వెంకటస్వామికి ప్రాతినిధ్యం చేయడంజరిగింది.

వాక్ఫ్ బోర్డు సవరణ చట్టం-2024పై వాడి వేడిగా అఖిల పక్ష సమావేశం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కెఎం.షకీల్ షఫి

కార్యక్రమానికి హాజరైన అఖిల పక్షం నేతలు

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని అజాద్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం కెఎం.షకీల్ షఫి నేతృత్వంలో జరిగిన అకిలపక్ష సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముక్య అతిథులుగా రాష్ట్ర మూతపల్లి అసోషియేషన్ సభ్యులు, మత పెద్దలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, న్యాయవాదులు హాజరై వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుకొండ దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా మాజీ మున్సిపల్ నూర్ మహ్మద్, మేయర్ వాసీమ్, సైఫుల్లా, రిజ్వాన్, ఖాజా, దాదాగాంధీ, ఆవాజ్ వాలి, తాజుద్దీన్, షౌకత్‌ఖాన్, బ ఆబా, మహబూబ్ బాషా, సాదిక్, స్టోర్‌బాషా, నూర్, షేక్షా, బాలాజీ, అనంత రెడ్‌డ్రాప్స్ సర్దార్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

సాయిట్రస్ట్ సేవలను అభినందించిన జిల్లా కలెక్టర్

- వీల్‌చైర్ అందించిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త

గత నెల జూలై 22న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో భాగంగా కక్కలపల్లి రూరల్‌కు చెందిన 16 సంవత్సరాల భవానిశంకర్ అనే యువకునికి చిన్నతనం నుండి బుద్ధి మాం ద్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో వున్న ఆ బాలున్ని ఎత్తుక ్పని అర్జీ ఇచ్చేందుకు తల్లిదండ్రులు శ్రీనివాసులు, కిన్నెర వచ్చి కలెక్టర్‌కు ఒక వీల్‌చైర్ ఇప్పించాలని అభ్యర్థించారు. సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయ సాయి కుమార్ సోమనాథ్‌నగర్‌కు చెందిన రాజసింహను సంప్రదించి వారి తండ్రి కీ॥శే॥ వి.ఎల్.రామమూర్తి జ్ఞాపకార్థం 17.500 రూపాయల విలువ చేసే మల్టీ పర్పస్ వీల్‌చైర్‌ను తీసుకున్నారు. వీల్‌చైర్‌ను ఉదయం రెవెన్యూ భవన ్లో జరుగుతుననన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ అబ్దుల్‌రసూల్ చేతుల మీదుగా వీల్‌చైర్‌ను అందచే శారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ంతో పాటు స్వచ్ఛంధ సంస్థలు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేయా లనీ వెంటనే స్పందించి వీల్‌చైర్ అందించిన సాయిట్రస్ట్ సేవల ను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో సాయిట్రస్ట్ సభ్యులు రాఘ వేంద్ర, నారాయణ నాయక్, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందచేస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పొగాకు నియంత్రణ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్

అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు డా.జి.నారాయణస్వామి, పొగాకు నియంత్రణ, అసంక్రమిత వ్యాధుల జిల్లా కార్యక్రమ అధికారి, జాతీయ పొగాకు నియం త్రణ రాష్ట్ర లీగల్ కన్సల్టెంట్ పుట్టిన శివశంకర్, పోలీసు వారి సహకారంతో జిల్లా పొగాకు నియంత్రణ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలి నుండి ర్యాలీగా వెళ్తూ పొగాకు ఉద్పత్తులను విక్రయిస్తున్న షాపు యజమానులకు అవగా హన కల్పిస్తూ ఆర్టిఇసి బస్టాండ్ వరకు తనిఖీ చేస్తూ అతిక్ర ్మించిన వారిలో ఒక్క రికి జరిమానా 200 విధించారు.

పొగాకు నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం